## భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటాలి : ఎస్పీ శ్రీనివాసరావు

**మెదక్ టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
భవిష్యత్తు తరాల సంక్షేమమే వన మహోత్సవ కార్యక్రమ లక్ష్యమని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించగా, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా పోలీసులు ముందుండాలని, అన్ని పోలీసు స్టేషన్లలో 18000 మొక్కలు నాటాలని ఆదేశించారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పేర్కొన్నారు. ప్రకృతికి అందం మొక్కలేననీ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి ప్రసన్న కుమార్, సైబర్ క్రైమ్ డియస్పి సుభాష్ చంద్ర బోస్, ఏఆర్ డియస్పి శ్రీ రంగానాథ్, ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, మెదక్ రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖరరెడ్డి, ఆర్ఐ శ్రీ రామ కృష్ణ, శైలందర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## అభివృద్ధి పనులు ప్రారంభం : ఎంపిడివో

**నర్సాపూర్ రూరల్, ఆగస్ట్ 22, ప్రభాతవార్త:**
మండలంలోని పనుల జాతరలో భాగంగా పలు గ్రామాలలో ఎంపీడీవో మధులత అభివృద్ధి పనులను శుక్రవారం ప్రారంభించారు. రెడ్డిపల్లి, గొల్లపల్లి, రుస్తుంపేట్, మూసాపేట్ గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో పనుల జాతర 2025 కార్యక్రమాలు 34 పంచాయతీల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా పశువుల షెడ్‌లు, గొర్రెల షెడ్‌లు, కోళ్ళ షెడ్‌లు, నాడెన్ వర్మి కంపోస్టు, కమ్యూనిటీ సోక్ పిట్టు, ఇంకుడు గుంతలు, స్కూల్ టాయిలెట్స్ హార్టికల్చర్ బోర్ రిచార్జు స్ట్రక్చర్ మొదలైన పనులకు భూమి పూజలు చేశారు. 7 పంచాయతీలలో ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం గ్రామసభలు పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించి గ్రామంలో ఎక్కువ పని దినాలు చేసిన వేజ్ సీకర్, పంచాయతీ మల్టిపర్పస్ వర్కర్స్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎపీవో అంజిరెడ్డి, ఈసీ ముజీబ్, టీఏలు మురళి, దిపికా, అలిం, జ్యోతి అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూళీలు, లబ్దిదారులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ధ్యేయమని ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలం మద్వార్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర 2025 లో భాగంగాపనుల. పంటభివృద్ధి, భూసంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయ క్షేత్రంనికి వెళ్లే రహదారులకు కలవట్లు, క్యాటరీన్ షెడ్డులు( బర్రెలా షెడ్డులు!!గొర్లు మేకల షెడ్డులు)వంటి పనులలో భాగంగా శుక్రవారం మద్వార్ మరియు లింగనాయక్ పల్లి గ్రామం పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, మాటల ప్రభుత్వం కాదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటల్లో ప్రతి ఒక్కటి నెరవేర్చుతున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని ఎమ్మెల్యే మొక్కలను నాటడం జరిగింది. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమలకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, నారాయణ మాజీ ఎంపీటీసీ, శివరాజ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కృష్ణ ముదిరాజు, భూమయ్య ముదిరాజు, సర్దార్ నాయక్, రామ గౌడ్, మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### శాంతియుత వాతావరణంలో
## గణేశ్ ఉత్సవాలు నిర్వహించాలి
### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 22, ప్రభాతవార్త :** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్, ఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు సహృద్భావ వాతావరణంలో జరగాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటించి జిల్లా ప్రతిష్ట పెంచేలా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు అసౌకర్యం లేకుండా మండపాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టితో చేసిన విగ్రహాలనే వినియోగించాలని, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని, ప్రతి మండప నిర్వాహకులు కూడా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డీజే సౌండ్లను నిషేధించామని, భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్ఓ పద్మజ రాణి, మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చీకోడ్‌లో యూరియా పంపిణీ



చీకోడ్ సొసైటీలో యూరియా విక్రయిస్తున్న అధికారులు

**పావన్నపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త :** పావన్నపేట మండలం చీకోడ్ సొసైటీలో శుక్రవారం అధికారుల సమక్షంలో యూరియా విక్రయించారు. ఒక్కోరైతుకు ఒక సంచి చొప్పున 440 బ్యాగులు వంపిణీ చేశారు. రైతులు ఆధార్ కార్డు తీసుకురావాలని కోరాదు. కార్యక్రమంలో తహశీల్దార్ సతీష్, వ్యవసాయాధికారి నాగమాధురి, ఏఇఓలు రజిత, జనార్దన్, సందీప్, సొసైటీ చైర్మన్ దత్తురాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

## చేర్యాల ఎంపిడివోగా శ్రీనివాస్

**చేర్యాల, ఆగస్టు 22, ప్రభాతవార్త :**
చేర్యాల మండల ఎంపిడీవోగా చిలుముల శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇంచార్జీ ఎంపిడీవోగా పని చేసిన మహబూబ్ అలీ విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో జిల్లా కలెక్టర్ ఆయనపై సస్పెన్సన్ వేటు వేశారు. దీంతో రాయపోల్ మండల ఎంపిడివోగా పనిచేసిన శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగించారు.



చేర్యాల నూతన ఎంపిడీవో శ్రీనివాస్

# యూరియా సరఫరా చేసే బాధ్యత కేంద్రానిదే

**అందరికీ ఎరువులు అందేలా చూస్తాం**
**గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి చేసే బాధ్యత నాదే**
**మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్**

**హుస్నాబాద్ రూరల్/అక్కన్నపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త :** రైతులకు సరిపడే యూరియాను సరఫరా చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. మండలంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. గొల్లకుంట, గండిపల్లి గ్రామాలలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. కట్కూర్, అక్కన్నపేట, కేశనాయక్ తండా, నందారం, మల్‌చెరువు తండా, రామవరం గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. అనంతరం నందారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులకు సరిపడే యూరియాను అందించే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని కావాలనే రాష్ట్ర ప్రభుత్వాన్ని బదనాం చేసే కార్యక్రమాన్ని బిజెపి చేపట్టడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ ఎంపిలందరూ ఒత్తిడి తీసుకవచ్చి రాష్ట్రానికి సరిపడా యూరియాను తీసుకువచ్చే బాధ్యత తీసుకున్నారని తెలిపారు. యూరియా సరఫరాపై కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చిందని త్వరలోనే రైతులకు యూరియా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. హుస్నాబాద్‌కు గుండెకాయలాంటి గౌరవెల్లి ప్రాజెక్టు పనులను పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందించే బాధ్యత తనదేనని తెలిపారు. గండిపల్లి, నందారం రెవెన్యూ గ్రామాలలోని సీలింగ్ భూముల సమస్యలపై రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి మార్గం చూపిస్తానని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేయడానికి సిఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

**హుస్నాబాద్‌లో...**
పనుల జాతర 2025లో భాగంగా హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ గ్రామంలో పాఠశాల ప్రహరీగోడ పునర్ నిర్మాణ పనులకు మంత్రి భూమి పూజ చేశారు. అనంతరం మండలంలోని ఉమ్మాపూర్‌లో నాగారం నుంచి మహమ్మదాపూర్‌కు వరకు వయా ఉమ్మపూర్ వరకు రూ.2.77 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.12 లక్షలతో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆయా కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, ఆర్డీఓ రామ్మూర్తి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కెడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఎఎంసి చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఎసిపి సదానందం, పార్టీ శ్రేణులు జంగపల్లి ఐలయ్య, సంజీవ రెడ్డి, సారయ్య, ప్రభాకర్, బాలరాజు, దాము, మహేందర్‌రెడ్డి, రాగి శ్రీనివాస్, రాజిరెడ్డి, రాజు, దామోదర్, బానోత్ రమేష్, గోపాల్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న మంత్రి ప్రభాకర్‌గౌడ్

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో డబ్బులు డిమాండ్ చేసిన
## సిద్దిపేట రూరల్ హౌసింగ్ ఎఈ సస్పెన్షన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న మేస్త్రీ నుంచి డబ్బులు డిమాండ్ చేసిన అవినీతి అధికారి సిద్దిపేట రూరల్ మండలం హౌసింగ్ ఏఈ కె.వెంకన్న విధుల నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ హైమావతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని వెంకటపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న మేస్త్రీ చింత వెంకటయ్యను ఏఈ డబ్బులు డిమాండ్ చేసిన విషయం కలెక్టర్ దృష్టికి రావడంతో జడ్పీ సీఈఓ రమేష్‌ను విచారణ అధికారిగా నియమించారు. సీఈవో రమేష్ గ్రామంలో విచారణ చేయగా ఏఈ రూ.50 వేల డబ్బులు డిమాండ్ చేయగా మేస్త్రీ రూ.5 వేలు ఇచ్చిన విషయం వాస్తవమేనని తెలడంతో కలెక్టర్‌కు నివేదిక అందించారు. నివేదిక అధారంగా సిద్దిపేట రూరల్ హౌసింగ్ ఏఈని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## మెప్మా ఆర్‌పి విధుల నుంచి తొలగింపు

**గజ్వేల్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మెప్మా విభాగంకు చెందిన సరస్వతి స్లమ్ సమాఖ్యలో రిసోర్స్ పర్సన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎనగుర్తి కృష్ణలీలను విధుల నుండి తొలగిస్తున్నట్లు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ సరస్వతి స్లమ్ సమాఖ్యలోని ఎనిమిది గ్రూపులకు చెందిన మహిళా సంఘాల సభ్యులను మోసం చేసి బ్యాంక్‌ల నుండి రుణాలు తీయించి తన సొంతానికి వాడుకున్నారని రుజువు కావడంతో జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు రిసోర్స్‌పర్సన్‌గా కృష్ణలీలను విధుల నుండి తొలగించడం జరిగిందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

## యూరియాతో లింకు చేసి మందులు అమ్మొద్దు
### పలు దుకాణాల యజమానులకు షోకాజ్ నోటీసు జారీ

**రామాయంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు శుక్రవారం నాడు రామయంపేట పట్టణంలో ఉన్న పలు ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ ఎరువుల నియంత్రణ చట్టం 1985 చట్టం ప్రకారం డీలర్లు ఎవరు యూరియాతో లింకు చేసి ఇతర మందులను రైతులకు అమ్మకూడదని ఆదేశించడం జరిగిందన్నారు. గురువారం నాడు జిల్లా ఉన్నతాధికారులకు అందిన ఫిర్యాదు మేరకు పట్టణంలోని రైతు బజార్, మన గ్రోమోర్ సెంటర్, అగ్రోస్ రైతు సేవ కేంద్ర నిర్వాహకులకు షోకాస్ నోటీసులు జారీ చేయడం జరిగిందనీ, మూడు రోజుల్లో వారి సమాధానం ఆధారంగా ఉన్నతాధికారులకు నివేదిక పంపి ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం తదుపరి చర్యల కోసం ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు .రామయంపేట మండల వ్యాప్తంగా యూరియా 2500 మెట్రిక్ టన్ను ఈ సీజన్కు అవసరం కాగా ఇప్పటివరకు 1853 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు ఇవ్వడం జరిగిందనీ, ఇంకా కావాల్సిన 700 మెట్రిక్ టన్నుల యూరియా కోసం ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపి వచ్చే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రామయంపేట తోపాటు , ప్రగతి ధర్మారం, రాయలపూర్ గ్రామాల్లో సుమారుగా 55 టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందని రాజు నారాయణ తెలిపారు.

# బుధేరా మహిళా డిగ్రీ కళాశాలను రోల్‌మోడల్‌గా మారుస్తా

**మంత్రి దామోదర రాజనర్సింహా**
**రూ.70కోట్లతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన**

**మునిపల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త:** ఆరు నెలల్లో బుధేరాలోని సాంఘీక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను రాష్ట్రంలో రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దనున్నట్లు వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి అందోలు నియోజకవర్గం పరిధిలోని మునిపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో రూ.70కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో చదివే విద్యార్థులకు భద్రత కల్పించటంతోపాటు మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. అనంతరం వారం రోజులు కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మంత్రి పరిశీలించారు. వీటి మరమ్మతులకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అల్లాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష జరిపి గ్రామస్తులతో మాట్లాడారు.

**టూరిజం హబ్‌గా సింగూరు ప్రాజెక్టు...**
త్వరలో సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్‌గా మార్చనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలపారు. మండలంలోని గార్లపల్లి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించిన తరువాత జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. బుదేరా నుంచి సిరూరు వరకు సింగూరు బ్యాక్‌వాటర్ వెంట రెండులైన్ల రోడ్డు ఏర్పాటుకోసం రూ. 60 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన తెలపారు. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా గార్లపల్లిలో హైలెవల్ వంతెన ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఈ రోడ్డుతో సింగూరు ప్రాజెక్టు వెనకభాగంలోని రాయికోడు, మునిపల్లి మండలాల్లో గ్రామాలు అభివృద్ధి చెందనున్నట్లు తెలిపారు. హైదరాబాదుకు వంద కిలో మీటర్లలోపు ఉన్న పెద్దప్రాజెక్టు సింగూరు అన్నారు. ప్రాజెక్టు మధ్యలో రాంచంద్రాపురం శివారులో 15 ఎకారాల విస్తీర్ణంలో రిసార్ట్ హోటల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సింగూరు బ్యాక్‌వాటర్ వెంట గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆధ్వర్యంలో రిసార్టులు ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. బుధేరా సిరూరు రోడ్డు ఏర్పాటుతోపాటు సింగీతం నుంచి కోడూరు వరకు రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ రెండు రోడ్ల నిర్మాణంతో సింగూరు బ్యాక్ వాటర్ గ్రామాలకు మెరుగైన రోడ్డురవాణ సౌకర్యాలతోపాటు ఈ ప్రాంతం టూరిస్టు హబ్‌గా మారనున్నట్లు మంత్రి దామోదర్ తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ ఛైర్మెన్ అంజయ్య, ఆర్డీవో రవీందర్‌రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మెన్ దుర్గయ్య, మార్కెట్ కమిటి ఛైర్మెన్ సుధాకర్‌రెడ్డి, నాయకులు సతీష్, రాంరెడ్డి, వీరన్నపాటిల్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

## జిపి ఆర్టీసీ డిపోను తనిఖీచేసిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోను శుక్రవారం హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ ఖుస్రోషాఖాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ బస్సు బే మరియు ప్రజ్ఞాపూర్ బస్సు స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. డిపోలో సూపర్వైజర్స్ మరియు ఇతర సిబ్బంది, డిపో పెర్ఫార్మెన్స్ పరిశీలించారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపో రక్షా బంధన్ స్పెషల్ ఆపరేషన్‌లో స్టేట్ లెవల్ 3వ స్థానంలో మరియు రీజినయర్‌లో 1వ స్థానంలో నిలిచిందని కొనియాడారు. డిపో పరిధిలోని ప్రయాణీకులకు అనుగుణంగా బస్సులు పెంచేందుకు తగిన సూచనలు ఇచ్చారు. అంతకు ముందు డిపో ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ కృష్ణమూర్తి, డిపో మేనేజర్ పావన్, అసిస్టెంట్ మేనేజర్ బాబునాయక్, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్మెన్ జమీల్, డిపో సిబ్బంది పాల్గొన్నారు.




మొక్కను నాటి నీళ్లు పోస్తున్న హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్

# ఎంపిలందరం కలిసి రాష్ట్రానికి యూరియా తెస్తాం

**మెదక్ ఎంపి రఘునందన్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ఎంపిలందరంకలిసి రాష్ట్రానికి రావాల్సిన ఎరువులను తీసుకవస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ వారం రోజుల్లో రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వడానికి కేంద్ర సర్కారు సిద్దంగా ఉందన్నారు. యూరియా విషయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కృత్రిమ కొరత సృష్టించడం వలనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాజకీయ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు నమ్మి రైతులు ఆవేదనకు గురి కావవొద్దన్నారు. యూరియా కృత్రిమ కొరత సృష్టించే వారిపై అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కారు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల మీద వివక్ష చూపుతుందని మాట్లాడడం సరికాదన్నారు. మోడీ అన్ని రాష్ట్రాలను సమాన దృష్టితో చూస్తూ నిధులు ఇస్తున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ సర్కారు తెలంగాణ ప్రజల సొమ్మును పంజాబ్ రైతులకు అందిస్తే ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు బీహర్‌లో కాంగ్రెస్ పార్టీ అధినేత పర్యటనలకు రాష్ట్ర హెలికాప్టర్ వినియోగిస్తున్నారని ఆరోపించారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, మెదక్, నర్సాపూర్, పటాన్‌చెరువు నియోజకవర్గాలలో 56 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.4.5 కోట్లు, 28 గ్రామ పంచాయతీల నిర్మాణాలకు రూ.5.6 కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం 75 శాతం రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఊరు ఊరా పనుల జాతర కార్యక్రమంలో పనులకు భూమి పూజ చేయాల్సి ఉండగా కొందరూ కాంగ్రెస్ నాయకులు ముందుగానే భూమి పూజలు చేసి పనులు ప్రారంభించడం సిగ్గుచేటని అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు.
సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, నాయకులు వంగ రామచంద్రారెడ్డి, దూది శ్రీకాంత్‌రెడ్డి, బాసంగారి వెంకన్న కాసనగొట్టు సంతోష్, విభీషన్‌రెడ్డి, తాటికొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రఘునందన్‌రావు

## మహ్మదాపూర్ పంపు హౌస్‌లో విద్యుత్ షాక్
### ఒకరి పరిస్థితి విషమం..మరొకరికి స్వల్పగాయాలు

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ పంపుహౌస్‌లో మరమ్మతులు చేస్తుండగా ముగ్గురు కార్మికులకు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరొకరికి స్వల్ప గాయాలైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. గురువారం మధ్యాహ్నం పంపుహౌస్‌లో మరమ్మతులు చేస్తున్న క్రమంలో బొల్లి పవన్‌తో పాటు మరికొందరు విద్యుత్ షాక్‌కు గురయ్యారు. దీంతో వారు విశ్రాంతి నిమిత్తం ఇంటికి వెళ్లిపోయారు. దీంతో ఆ పనిని కొనసాగించడానికి పంపుహౌస్‌లో పనిచేస్తున్న శ్రీకాంత్‌ను ఆ రోజు సెలవులో ఉండటంతో గుత్తేదారులు డ్యూటీకి రావాలని కోరారు. తప్పని పరిస్థితుల్లో విధులకు వెళ్లడంతో మధ్యాహ్నం పవన్‌కు షాక్ తగిలిన ప్రదేశంలోనే శ్రీకాంత్‌ను పనిచేయాలని చెప్పడంతో అతను నిరాకరించారు. దీంతో ఇష్టం ఉంటే పనిచెయ్యి లేదంటే ఇంటికి వెళ్లిపో అని వారు మండిపడ్డారు. చేసేదేమిలేక రాజేందర్ అనే మరో వ్యక్తితో కలిసి శ్రీకాంత్ మరమ్మతులు ప్రారంభించాడు. ఈక్రమంలో రాత్రి 11 గంటల సమయంలో మరోసారి విద్యుత్ షాక్ కొట్టడంతో శ్రీకాంత్ కాళ్లు, చేతులు, ముఖం పూర్తిగా కాలిపోయాయి. రాజేందర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. అయితే విద్యుత్ షాక్ తగిలి ప్రాణాపాయ స్థితిలో ఉన్న శ్రీకాంత్‌ను కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఆసుపత్రికి తరలించారు. మరో వ్యక్తి రాజేందర్‌ను పంప్ హౌజ్ కాంట్రాక్టర్ ఎక్కడికి తీసుకెళ్లారో తెలియదని గ్రామస్తులు తెలిపారు. గతంలో సైతం ఈ పంపు హౌస్‌లో ఎంతో మందికి విద్యుత్ షాక్ తగిలి అనేక ప్రమాదాలు జరిగినా..కాంట్రాక్టర్, విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. విద్యుత్ షాక్‌కు గురైన బాధితులను ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వరుస ప్రమాదాలపై నిలదీసినా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని గ్రామస్తులు, కార్మికులు వాపోతున్నారు. కార్మికులకు సెఫ్టీ కిట్లు అందించకుండా వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కాంట్రాక్టర్‌తో పాటు వారికి వత్తాసు పలుకుతున్న విద్యుత్ అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అధికార పార్టీ నాయకుల అండతో అధికారులు, కాంట్రాక్టర్లు చెలరేగిపోతున్నారని మండిపడుతున్నారు.

## నకిలీ తేనెను తయారుచేస్తున్న వ్యక్తి అరెస్ట్

**గజ్వేల్ టౌన్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లో ఓ ఇంటిని అడ్డాగా చేసుకొని నకిలీ తేనెను తయారు చేస్తున్న వ్యక్తిని శుక్రవారం సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు పట్టుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రం బైన్యా సిరిసియా కుర్ధ్ ఈస్ట్ చంపారాకు చెందిన మన్సూర్ ఆలమ్(33) ప్రజ్ఞాపూర్‌లోని ఒకరి ఇంట్లో కిరాయికి ఉంటూ గతకొన్ని రోజుల నుండి నకిలీ తేనె తయారుచేసి వివిధ టీ షాపుల్లో, దుకాణాలలో అమ్ముతున్నాడు. నమ్మదగిన సమాచారంతో గురువారం సాయంత్రం ఇంటిపై రైడ్‌చేసి అదుపులోకి తీసుకొని, అతని వద్ద ఉన్న నకిలీ తేనె, పటిక, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఎస్ఐ రఘుపతి అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నకిలీ తేనెతో పాటు నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**-ఎఎంసి చైర్మన్ విజయమోహన్**

**వర్గల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసి నిధులు కేటాయిస్తున్నట్లు వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయమోహన్, కాంగ్రెస్ నియోజకవర్గ ప్రచారకమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం చాంద్‌ఖాన్‌మక్త, మర్కుక్, ఇప్పలగూడ గ్రామాలలో అంగన్వాడీ భవన నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్‌ప్రభుత్వం రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వైస్ చైర్మన్ ముత్యంరెడ్డి, మాజీ ఎంపిటిసి సజనిత బిక్షపతిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతగళ్ల రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాలకృష్ణరెడ్డి, మర్కుక్ మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న రేవంత్‌రెడ్డి

**-ముందస్తు అరెస్ట్ చేయడం సరైందికాదు**

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్**

**గజ్వేల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

ప్రజాపాలన పేరిట ప్రజలను మోసంచేసే రేవంత్‌రెడ్డిసర్కార్ తెలంగాణకు అవసరంలేదని, ప్రజాసమస్యలపై సేవ్ హైదరాబాద్ పిలుపుమేరకు శుక్రవారం చలో సెక్రటేరియట్ ముట్టడికి బిజెపి అధిష్ఠానం పిలుపునిచ్చిన నేపథ్యంలో గజ్వేల్‌పట్టణంలో బిజెపినాయకులను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకోవడం సరైందికాదని బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్ యాదవ్ అన్నారు. ఈసందర్భంగా మనోహర్‌యాదవ్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రజలకు ముఖ్యమంత్రిగా కాకుండా ఢిల్లీ పర్యటనకే పరిమితం అయిన ముఖ్యమంత్రి అని, మున్సిపల్‌శాఖ మంత్రిగా ఆయన ప్రాధాన్యత ప్రజాసేవ కాదు కమీషన్లు దండుకోవడమే అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే కాంగ్రెస్‌పాలన తెలంగాణకు అవసరంలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్, సీనియర్ నాయకులు ఎల్కంటి సురేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నత్తి శివకుమార్, బిజెపి ప్రధాన కార్యదర్శులు మద్దూరి నరసింహా, నాయిని సందీప్‌కుమార్, ఉపాధ్యక్షులు వడ్డేపల్లి ప్రసాద్, ఇప్ప స్వామి, బారు అరవింద్, గడియారం రాజేశ్వర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్‌లో బిజెపి ముందస్తు అరెస్ట్

**నారాయణఖేడ్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీలలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం, ముఖ్యంగా ధ్వంసమైన చెరువులు, రోడ్లు, యూరియాకొరత వంటి సమస్యల గురించి నిరసన ప్రదర్శనలు చేయడానికి ప్రయత్నించిన బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసింది. ప్రభుత్వ దృష్టిని ఆకర్షించి సమస్యలను పరిష్కరించమని కోరుతూ, సెక్రటేరియట్‌ను ముట్టడి చేయాలని బిజెపి నిర్ణయించింది. ఈనిరసనలో పార్టీనాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని ప్రణాళికలు రూపొందించారు. నిరసన ప్రదర్శనలవల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండటానికి, పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా మండల అధ్యక్షులు దశరథ్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్‌గౌడ్ బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్, యువ మోర్చా మండల అధ్యక్షులు భూంరాజ్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు పవన్ సాయందర్‌లను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ చర్యలు ప్రతిపక్ష నాయకుల నుంచి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నాయి. బిజెపి నాయకులు ప్రభుత్వం నిరసన ప్రదర్శనలను అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రజల సమస్యలపై మాట్లాడే హక్కును తొలగిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పరిస్థితి దారుణంగా ఉందని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## స్వంత ఖర్చుతో పిచ్చి మొక్కల తొలగింపు

**కొల్చారం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో తన సొంత నిధులతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెల్లి రాజు శుక్రవారం గ్రామంలోని పురవీధుల గుండా పెరిగిన పిచ్చి మొక్కలపై గడ్డి మందు అలాగే సైడ్ డ్రమ్స్‌లో దోమలమందు, గడ్డిమందు పిచికారి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లి రాజు, కొట్టాల బాలరాజ్, ప్రశాంత్, గురుప్రసాద్, మనోహర్, అనిల్, రమేష్, రాములు, కుమ్మరి మల్లేశం, గుండారం శ్రీను పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడండి

**కొల్చారం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

శుక్రవారం కొల్చారం మండలం లో తహసీల్దార్ శ్రీనివాస్ చారిని కలవడం జరిగింది. కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 60, 29, లో భూమి కబ్జాకు గురవుతున్నది ఈ కబ్జా వెనకాల బడాబడా నాయకుల హస్తం ఉందని తహసీల్దార్ శ్రీనివాస్‌చారికి లిఖితపూర్వకంగా కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. కొల్చారం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఘనపూర్ పంతులు హరీష్ వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో కొరబోయిన శివప్రసాద్, ఒగ్గు మహేష్ యాదవ్, మన్నె సుభాష్, కుసంగి శ్రీశైలంలతోకలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## అధికారుల పహారా మధ్య యూరియా పంపిణీ

**వెల్దుర్తి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన వెల్దుర్తిలోని సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ దుకాణానికి శుక్రవారం లారీలో 500బస్తాల యూరియా రావడం జరిగింది. ఈవిషయం తెలుసుకున్న రైతులు ముక్కుమ్మడిగా ఒకేసారి ఎగబడ్డారు. దీంతో అధికారులు ఫర్టిలైజర్‌దుకాణం వద్దకు స్థానిక తహసీల్దార్ బాలలక్ష్మి, వ్యవసాయశాఖ అధికారి ఝాన్సీ. పోలీసులు చేరుకొని రైతులకు కావాల్సిన యూరియాను టోకెన్ సిస్టంతో అధికారుల దగ్గరుండి వారికి పంపిణీ చేస్తున్నారు. దీంతో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు పంపిణీ చేయడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఏదేమైనా రైతులకు సరిపడా యూరియా ప్రభుత్వం వెంటనే అందించాలని రైతుల డిమాండ్‌చేస్తున్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

**వెల్దుర్తి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో శుక్రవారం పోలీసులు ముందస్తుగా బిజెపి నాయకులను స్టేషనుకు తరలించారు. మార్వాడి గోబ్యాక్ నినాదంతో ఈ రోజు తెలంగాణబంద్ నిర్వహిస్తుండగా అందుకు బిజెపి నాయకులు హైదరాబాద్‌కు తరలి వెళ్లకుండా వారిని ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారి సొంత పూచికత్తుపై విడుదలచేశారు. కొందరి స్వార్థంకోసమే ఈఉద్యమాన్ని లేవనెత్తుతున్నారని బిజెపి నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దాసు, నాయకులు తదితరులు ఉన్నారు.

## అధికారులకు వినతిపత్రం సమర్పించిన బిజెపినాయకులు

**వెల్దుర్తి, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మాసాపేట మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై బిజెపి నాయకులు శుక్రవారం స్థానిక తహసీల్దార్‌కు ఎంపిడివోకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి పిలుపుమేరకు మండలంలో నెలకొన్న సమస్యలపై అధికారులకు వినతి పత్రం సమర్పించడం జరిగిందని మండల అధ్యక్షులు ఎం నాగేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి నవీన్‌యాదవ్ అన్నారు. గ్రామాల్లో సర్పంచులు లేక ఎక్కడ చూసినా సమస్యలే ఉన్నాయని ఇటీవల కురిసిన అకాలవర్షాల కారణంగా రైతులపంటలు, ఇల్లుకూలిపోవడం, రహదారులు ధ్వంసం కావడం సమస్యలు నెలకొన్నాయని రైతులకు పంట నష్ట పరిహారం అందించాలని ఇల్లుకోల్పోయిన బాధితులకు గృహాలు మంజూరు చేయాలని రహదారులకు మరమ్మతులు చేయించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గ్రామాల్లో డ్రైనేజీలో దోమల బెడద కోసం పిచికారి చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూతో బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు మృతి

**-పరామర్శించిన వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**జగదేవ్‌పూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

జగదేవ్‌పూర్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షుడు కొంతం మహేష్ డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మహేష్ మృతదేహాన్ని సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మండల పిఏసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# యూరియాపై కాంగ్రెస్, బిఆర్ఎస్‌లవి అసత్య ప్రచారాలు

**-కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో ఏప్రభుత్వం అధికారంలో ఉన్నా సమష్టిగా నిధులు విడుదల చేస్తుంది**

**-మెదక్ ఎంపి రఘునందన్‌రావు**



భూమి పూజ చేస్తున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**దుబ్బాక, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు కేంద్రంపై అసత్య ప్రచారాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి నిర్లక్ష్యం వహించిందని మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్‌రావు మండిపడ్డారు. తప్పుడువార్తలు, ఆరోపణలని రైతులు నమ్మవద్దని, దేశరైతుల ప్రయోజనాల కోసం కేంద్రప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టంచేశారు. శుక్రవారం అక్బర్‌పేట భూంపల్లి మండలపరిధిలోని చిట్టాపూర్‌గ్రామంలో రూ. 8లక్షల (ఎంఎన్ఆర్ఈజిఎస్ నిధులు) వ్యయంతో నూతనంగా భవన నిర్మాణానికి తలపెట్టిన అంగన్వాడీ కేంద్ర భవన పనులను ఎంపి రఘునందన్‌రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం మెరుగైన పనితీరు కనబరిచిన పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ తర్వాత చైనా నుంచి భారత్‌కు రావాల్సిన 50లక్షల మెట్రిక్‌టన్నుల యూరియా ఆలస్యం కావడంవల్ల ఇలాంటిపరిస్థితి నెలకొందని, మరో వారం రోజుల్లోగా యూరియా ఇబ్బందులు తీరనున్నాయని రైతులకు వెల్లడించారు. అనంతరం అంగన్వాడీకేంద్రం, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటించి పలు ప్రశ్నలకు సమాధానం రాబట్టారు. ప్రాథమిక పాఠశాలకు నూతనంగా 5 తరగతి గదులను వచ్చే ఏడాది వేసవిలోగా ఎంపి నిధులతో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన్ని ఎంపిపిఎస్, అంగన్వాడీ టీచర్లు శాలువాతో సన్మానించారు. ఎంపి వెంట పంచాయతీరాజ్ డిఈ సూర్యప్రకాష్, ఏఈ రిజ్వాన్, ఎంఈఓ అంజయ్య, ఎంపిడివో ఎండి జహూర్, ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్లయ్య, సూపర్వైజర్ రాజేశ్వరి అంగన్వాడీ టీచర్లు జ్యోతి, జయమ్మ, మాజీ సర్పంచ్ పోతనక రాజయ్య, బిజెపి ఆయా మండలాల అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, అనిల్‌రెడ్డి, పూర్ణచంద్, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ వైఖరి వల్లే రాష్ట్రంలో యూరియా కొరత

**-కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్**

**నర్సాపూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యల వల్లనే మన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని పేర్కొంటూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో విధంగా రైతులకు సకాలంలో యూరియా అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులకు యూరియా అందిస్తున్న కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించాల్సిన యూరియాను అందించకపోవడం వల్ల యూరియా కొరత నెలకొంది అన్నారు. అయినా సరే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను అందించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులుగౌడ్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడుతూ యూరియా కొరతలేకుండా చూడాలంటూ తక్షణమే అన్ని కేంద్రాలకు యూరియా లారీలను పంపించాలని కోరారు. రైతులెవ్వరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేస్తుందని ఆంజనేయులుగౌడ్ రైతులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మైనార్టీ మండల అధ్యక్షుడు అజ్మత్, బీసీ సెల్ నర్సాపూర్ మండల అధ్యక్షుడు రెడ్డిపల్లి అశోక్ గౌడ్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పాఠశాలను సందర్శించిన వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

రుస్తుంపేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండలపరిధిలోని రుస్తుంపేటగ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, ప్రాథమికపాఠశాలను బిజెపి నాయకులతోకలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్నసమస్యలను ప్రత్యక్షంగాచూసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ రుస్తుంపేట గ్రామ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, ప్రాథమికపాఠశాలలో విద్యార్థులకు కనీసవసతులు కరువయ్యాయి అన్నారు. ఈవిషయాలను మెదక్ ఎంపి రఘునందన్‌రావు దృష్టికి తీసుకెళ్లి నిలిచిపోయిన పనులు మిగతా పనులు పూర్తయ్యేలా అధికారులతో మాట్లాడి పరిష్కరించే చర్యలు తీసుకుంటామని వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్ వెల్లడించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, ఓబీసీ మర్చ జిల్లా ఉపాధ్యక్షులు గుండం శంకర్, బిజెపి మండల అధ్యక్షుడు నీలి నాగేష్, పట్టణ అధ్యక్షులు నీరుడు చంద్రయ్య, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌చారి, నాయకులు సంజీవరెడ్డి, నాగేష్‌గౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షుడు రాకేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిధిలో ముమ్మరంగా పనుల జాతర కార్యక్రమాలు

**నర్సాపూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలోభాగంగా గ్రామాల్లో ప్రగతిని సాధించేందుకు రాష్ట్రప్రభుత్వం పనులజాతర కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నర్సాపూర్‌మండలంలో అన్నిగ్రామాల్లో శుక్రవారం పనులజాతరలో గ్రామాల్లో గ్రామసభ సమావేశాలను నిర్వహించింది. సమావేశాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శి టిఎస్ఆర్ఎఫ్‌ఏ, అంగన్వాడీ టీచర్, ఆశావర్కర్స్, మాజీసర్పంచ్‌లు, గ్రామపెద్దల సమక్షంలో సమావేశాన్ని నిర్వహిస్తుందన్నారు. కట్ట సత్తయ్యకు, వికలాంగురాలు నాగమణికి, గ్రామపంచాయతీవర్కర్స్ ముగ్గురికి సన్మానం చేయడం జరిగింది.

## అంబేద్కర్ చిత్రపటాన్ని అవమానపరిచిన ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలి

**నాగల్‌గిద్ద, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

నాగల్‌గిద్ద మండలం మెర్గి మోడల్ స్కూల్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాన్ని స్థానిక ప్రిన్సిపాల్ ఛాంబర్ లో ఉన్న చిత్రపటాన్ని స్టోర్ రూమ్‌లో పడవేసి అవమానపరిచిందని, ఇది సరైన పద్ధతికాదని వెంటనే స్కూల్ ప్రిన్సిపాల్‌పైన చట్టపరమైన చర్య తీసుకోవాలని. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు యం.మైపాల్ డిమాండ్‌చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రిన్సిపల్ ఛాంబర్‌లో తనవెనకాల చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కొత్తగా వచ్చిన ప్రిన్సిపాల్ సువర్ణ అగ్రవర్ణ దురహంకారంతో వచ్చిన నాటి నుండి మాపై ఆఫీసర్లు ఈచిత్రపటాన్ని తీసేయమంటున్నారంటూ అవమాన పరుస్తూ అక్కడున్న దళిత వర్గానికి చెందిన అధ్యాపకులతోని తీసేయమని ఒత్తిడి చేయడం జరిగింది. వాళ్ళు తీసేయకపోవడం వలన ఆమె తీసి స్టోర్ రూమ్‌లో చిత్రపటాన్ని క్రింద పడేయడం జరిగింది. ఈవిషయంమై పై అధికారులు స్పందించి ప్రిన్సిపల్ పైన చట్టపరమైనచర్య తీసుకోవాలని లేని యెడల అన్ని సామాజిక సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని చలో మెర్గి మోడల్ స్కూల్ కార్యక్రమాన్ని పెడతామని హెచ్చరించారు.

## పరిశ్రమ దుమ్ము ధూళి నుండి రక్షించండి

**-నస్తీపూర్ గ్రామస్థుల మొర**

**హత్నూర, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

గ్రామసమీపంలోని కంపెనీనుంచి ఎగిసిపడుతున్న వ్యర్థాలనుంచి రక్షించాలని హత్నూర మండలం నస్థిపూర్ గ్రామస్థులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. గత రెండురోజులనుంచి కంపెనీ బాయిలర్‌నుంచి వెలువడుతున్న పొడిలాంటి దుమ్ము ధూళి గ్రామంలోని ఇళ్లపై, వస్తువులు, ఇంటిలోని ఆహారపదార్థాలు, ఇతరవస్తువులు, కూరగాయలపై పంటచేనులోని పంటలపై పడి ఇబ్బందులకు గురిచేస్తుందని వారు పేర్కొన్నారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి సంబంధిత పరిశ్రమ యాజమాన్యానికి తెలిపినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నివారణ చర్యలు తీసుకోకపోతే పరిశ్రమ ముందు ఆందోళన చేయాల్సి వస్తుందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలుతీసుకొని తమకు న్యాయం చేయాలని నస్తీపూర్ గ్రామస్థులు కోరుతున్నారు.

## వైభవంగా ప్రారంభమైన జాతీయ సదస్సు

**-డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్**

**మెదక్ టౌన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

మెదక్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధ్వర్యంలో రెండురోజుల జాతీయ సెమినార్ కార్యక్రమం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైదరాబాద్ ఐసీఎస్ఎస్ఆర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈగవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్, వికసిత్‌భారత్ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇలాంటి సెమినార్‌లవల్ల విద్యార్థుల్లో మార్పు వస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న ఆధునికతకు అనుకూలంగా అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, అధ్యాపకులు శరత్‌రెడ్డి, తిరుమలరెడ్డి, సురేందర్ రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**చిన్నశంకరంపేట, ఆగస్ట్ 22, ప్రభాతవార్త:**

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేట పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవకమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, డిజేలకు అనుమతి లేదన్నారు. ఈ ఉత్సవాలకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎలాంటి గోడవలకు తావు లేకుండా శోభాయత్రలు ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

# గజ్వేల్‌లో మొదలైన మార్వాడీ గో బ్యాక్ నిరసన సెగ

**-మార్వాడీ వ్యాపారాలపై నియంత్రణ చట్టం వేయాలి**

**-ఉపాధి కోల్పోతున్న చేతివృత్తులను కాపాడాలి**

**-పొన్నాల కుమార్, గడియారం వెంకటచారి**



అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలుపున్న పొన్నాల కుమార్, గడియారం వెంకటచారి

**గజ్వేల్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):**

మార్వాడీ గో బ్యాక్ నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా శుక్రవారం ఓయూ జెఏసి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త బంద్ సందర్భంగా గజ్వేల్ పట్టణంలో పలు దుకాణాలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. ఈ బంద్‌కు విశ్వకర్మ మనుమయ సంఘం, స్వర్ణకారుల సంఘం, బట్టల దుకాణాల సంఘం, కిరాణా షాపులు, వైశ్య సంఘం, దళిత సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం దళిత రత్న అవార్డు గ్రహీత పొన్నాల కుమార్, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండస్వామి, విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకటచారి, కోశాధికారి అరుణోజు లక్ష్మినరసింహాచారి, ఉపాధ్యక్షుడు గడియారం వెంకటేశంచారి, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు బాలచారిలు మాట్లాడుతూ రాష్ట్రంలో మార్వాడీలు చేస్తున్న దోపిడీ మూలంగా తెలంగాణ సొమ్ము అంతా గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్రలకు వెళ్తుందని వాపోయారు. మార్వాడీల మూలంగా రాష్ట్రంలో చేతివృత్తులపై ఆధారపడి బ్రతుకుతున్న బిసిలు, ఎస్సీలు వారి ఉపాధి కోల్పోయి అప్పులబాధతో రోడ్డున పడుతున్నారన్నారు. మార్వాడీలు గజ్వేల్ పట్టణంలో విచ్చలవిడిగా వస్తున్నారని, నకిలీ వస్తువులు అమ్ముతూ తెలంగాణ ప్రజలను దోచుకుంటున్నారని వాపోయారు. పాన్ బ్రోకర్స్ రైతుల వద్ద నుండి, నిరుపేదల వద్ద నుండి బంగారం తాకట్టు పెట్టుకొని రూ.3, రూ.4 చొప్పున వడ్డీ వేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మార్వాడీల వ్యాపార మాఫియాకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం తప్ప ఎవరినీ కించపరిచేది కాదని స్పష్టం చేశారు. ఇక్కడ వనరులను వాడుకుంటూ వారి షాపులలో ఇక్కడ ఉన్న వారికి ఉపాధి కల్పించకుండా వారి రాష్ట్రం నుండే తీసుకువచ్చి పని చేయించుకుంటున్నారన్నారు. తెలంగాణలో అనగారిన వర్గాల పొట్టకొడుతున్నారని స్వర్ణకారులు రాష్ట్ర వ్యాప్తంగా వారి ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. వడ్ల, కమ్మరికి సంబంధించిన కులవృత్తికి సైతం ఇతర రాష్ట్రాలకు చెందిన వారు చేయడంతో పని లేకుండా పోతుందన్నారు. భవిష్యత్తులో తెలంగాణ ఉనికికి ప్రమాదం ఉందని, మార్వాడీలను వెళ్లగొట్టే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు. మార్వాడీ షాపుల్లో స్థానికులకు ఉపాధి అవకాశం కల్పించాలని, మార్వాడీలు తెలంగాణ వ్యక్తులపై దాడులుచేస్తే సహించబోమని హెచ్చరించారు. రాష్ట్ర బంద్‌లో భాగంగా అర్థరాత్రి అక్రమ అరెస్ట్ చేసినటువంటి తెలంగాణ ఉద్యమకారులను వెంటనే విడిచిపెట్టాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గజ్వేల్‌లో బంద్‌కు సహకరించిన వ్యాపారస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మనుమయ సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యాల విఠలాచారి, బిఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు గడియారం స్వామిచారి, అనంతోజు ఆంజనేయచారి, మురళిచారి, నర్సింహాచారి, నారాయణచారి, శ్రీనివాసచారి, భాస్కర్‌చారి, దశరథచారి, భాను, రమేష్‌చారి, మొబైల్ షాపుల సంఘం అధ్యక్షుడు శివ, బ్యాంగిల్ స్టోర్స్ అధ్యక్షుడు నందన్ తదితరులు పాల్గొన్నారు.

## టైలరింగ్‌తో ఆర్థిక భరోసా

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లులకు 30 మందికి ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ఏర్పాటుచేసి వారికి ఆర్థికభరోసా కల్పించడానికి ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని వెల్కటూర్ ప్రభుత్వ పాఠశాలలో సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యా అకాడమిక్ మానిటరింగ్ అధికారి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా కళలు, ఆరోగ్యం అంశాలపైన అవగాహనకల్పిస్తూ సేవలను అందిస్తున్నామన్నారు. తల్లులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ చైర్మన్ కలవేని శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజయ్య, ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల, కో-ఆర్డినేటర్ రాజు, నిహారిక, టైలరింగ్ శిక్షకురాలు లత పాల్గొన్నారు.

## నేటివిద్యార్థులు సాంకేతికతతో కూడిన విద్యను అలవర్చుకోవాలి

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఓరియంటేషన్‌డేను నిర్వహించారు. ఈసందర్భంగా మిస్ సుష్మబండి, హెచ్‌ఆర్ మేనేజర్ టాలెంట్ ఆక్విజేషన్, హైదరాబాద్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు సాంకేతికతతో కూడిన విద్యను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు కేవలం సర్టిఫికెట్లు సాధించడమే కాకుండా అనుగుణంగా ఏదైనా సబ్జెక్టులో ప్రతిభను కనబరిచి సిఆర్‌టి క్యాంపస్ రిక్రూట్మెంట్ టెస్ ట్రైనింగ్ తీసుకొని మంచి ఉద్యోగంలో స్థిరపడాలన్నారు. జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వినయబాబు, కళాశాల కరెస్పాండెంట్,కార్యదర్శి కె.కృష్ణారావు, కళాశాల చైర్మన్ ప్రదీప్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి.పి.రాజు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో డైరెక్టర్లు రాకేష్‌రెడ్డి, కళాశాల అధిపతులు డాక్టర్ పద్మావతి, రహీం సుల్తానా, పాండురంగం, మహేష్, కల్పన, పిఆర్ఓ బొడ్డు రఘు, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరలక్ష్మీవ్రతం చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి

**-మలమంచి మోహన్ జ్యోషి**

**నారాయణఖేడ్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

వరలక్ష్మీవ్రతం చేయడంవల్ల మంచిఫలితాలు వస్తాయని ప్రముఖ జ్యోతిష్కులు మలమంచి మోహన్‌జ్యోషి అన్నారు. శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని నారాయణఖేడ్‌పట్టణంలోని శిరిడిసాయి బాబా ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు సామూహికంగా లలిత సహస్ర పారాయణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వరలక్ష్మిమాతను అత్యంత వైభవంగా అలంకరించి పూజా హారతి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధానఅర్చకులు మలమంచి మోహన్‌జోషి మాట్లాడుతూశ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతాన్ని చేయడం వల్ల కలిగే ఫలాలను ప్రయోజనాలను వివరించారు. అనంతరం సంగారెడ్డి చెందిన రమేష్ కుమార్ ఆధ్వర్యంలో మహాప్రసాదాన్ని వితరణచేశారు. వరలక్ష్మివ్రతాలలో పాల్గొన్న మాతృమూర్తులకు ఉపాధ్యాయదంపతులు విజయ కుమార్ భారతిల సౌజన్యంతో పూజాసామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో 100మందికి పైగా మాతృమూర్తులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆశాకార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**-సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా**

**జోగిపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

ఆశాకార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో తాలెల్మ పిహెచ్‌సి ముందు శుక్రవారంనాడు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు అందోలు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న పద్దెనిమిదివేల వేతనం అమలు చేయాలని, ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశాల వేతనం పెంచాలని కోరారు. వీటితోపాటు ఆశాలకు సంబంధించిన ఇతర సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఈనెల 25న సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు డిప్యూటి డిఎంహెచ్ సత్యనారాయనకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి యశోద, గంగ, స్వప్న, విజయలక్ష్మి, భాగ్యమ్మ, రోజా, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు సంక్షేమ పథకాలు

**చిన్నశంకరంపేట, ఆగస్ట్ 22, ప్రభాతవార్త:**

అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయని మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధి రుద్రారంలో ఎన్ఆర్‌జిఎస్ పనుల జాతరలో భాగంగా రుద్రారంలో లక్ష రుపాయలతో నిర్మించిన పశువులపాక, సంగాయపల్లిలో రూ.3లక్షలతో నిర్మించిన కోళ్ల ఫాంలను ఆయన ప్రారంభించారు. అలాగే సంగాయపల్లిలో ఉపాధి హామిలో ఎక్కువ పనిదినాలు వారి చేసిన గ్రామ పంచాయతీ అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారన్నారు. ఎంపిడివో దామోదర్, ఎపివో రాజ్‌కుమార్, సంపత్‌లు ఉన్నారు.

## బిజెపి నాయకుల అరెస్టు

**చిన్నశంకరంపేట, ఆగస్ట్ 22, ప్రభాతవార్త:**

చిన్నశంకరంపేటలో శుక్రవారం పోలీసులు బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అఖిలపక్ష విద్యార్థి సంఘాలు మార్వాడీ గో బ్యాక్ అనే నినాధంతో శుక్రవారం తెలంగాణ బంద్‌కు పిలుపునివ్వడంతో చిన్నశంకరంపేట పోలీసులు బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. భారత దేశంలో హిందువులంతా ఒకటే అని, బిజెపి ప్రతి హిందువుకు మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. అక్రమంగా అరెస్టుచేయడం తగదన్నారు. నాయకులు దశరథం, రవి, మధులు ఉన్నారు.

## పండగలు శాంతియుతంగా జరుపుకోవాలి

**చిలిపిచెడ్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

చిలిపిచెడ్ మండల తహసీల్దార్‌తో కలిసి స్థానిక సబ్ ఇన్స్‌పెక్టర్ గణేష్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంగా శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుల పెద్దలు, రాజకీయ పక్షాల ప్రతినిధులు, గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు. ముందస్తు జాగ్రత్తలపై ప్రత్యేక సూచనలు ఇవ్వడం జరిగింది. పండుగ సమయంలో శాంతి భద్రతలు పాటించడంలో అందరూ పోలీసు శాఖకు సహకరించాలని, మద్యం సేవలు, డిజె సౌండ్స్, ర్యాలీల్లో అశాంతి కలిగించే చర్యలు చేపట్టరాదని సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, నిమజ్జన కార్యక్రమాలు సమయపాలనతో జరగాలని, వర్గాల మధ్య విభేదాలు లేకుండా అందరూ సఖ్యతతో పండుగను నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎటువంటిసమస్యలు ఎదురైనా వెంటనే పోలీసుశాఖకు తెలియజేయాలని సూచించారు. శాంతి సమాజ అభివృద్ధికి పునాది అని అందరూ ఏకకంఠంగా అంగీకరించారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ బహిరంగసభను జయప్రదం చేయండి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 22, ప్రభుత్వార్త:**

వచ్చే నెల 20న సంగారెడ్డిలో జరిగే ఆమ్ ఆద్మీ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సెంట్రల్ జోన్ కమిటీ సభ్యులు సల్మాన్ రాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి రాజేశ్వర్లు కోరారు, శుక్రవారం సంగారెడ్డిలో బహిరంగసభ కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీని సంగారెడ్డి జిల్లాలో పటిష్టం చేయడానికి గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలకు పోటీ చేస్తామని వారు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పి లక్ష్మణ్ ఎం రాజేష్ చెన్నయ్య గౌస్ సుందర్ శివ శ్రీకాంత్ వేణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువాలు కప్పి నాయకులు ఆహ్వానించారు.



అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

## పనుల జాతరలో అభివృద్ధి పనులకు భూమి పూజలు

**కొమురవెల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం పనుల జాతరలో భాగంగా ప్రతి గ్రామం నుంచి ఒక పని తీసుకొని అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. మండలంలోని 11 గ్రామ పంచాయతీలలో రూ.10 లక్షల 30వేలతో 11 పనులను ప్రారంభించారు. పనులను ఈజీఎస్ నిధుల నుంచి చేపట్టారు. కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

## కెసిఆర్, హరీష్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం



కెసిఆర్, హరీష్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నేతలు

**చిన్నకోడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ మంజూరు పట్ల శుక్రవారం మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు చిత్రపటాలకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. హరీష్‌రావు కృషితోనే చిన్నకోడూరులో రైల్వే స్టేషన్ మంజూరైందని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ, పార్టీ మండల అధ్యక్షుడు కామిని శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరులో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని హరీష్‌రావు కోరిక మేరకు బిఆర్ఎస్ ఎంపి వద్దిరాజు రవిచంద్రకు చిన్నకోడూరులో రైల్వే స్టేషన్ మంజూరు చేస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నామని రైల్వేశాఖ అధికారులు ఉత్తరం రాశారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కామిని ఉమేష్‌చంద్రం, కనకరాజు, ఇట్టబోయిన శ్రీనివాస్, అబ్బిరెడ్డి, జంగిటి శ్రీనివాస్, భూంరెడ్డి, కొండం రవీందర్‌రెడ్డి, వెంకటేశం, కాల్వ ఎల్లయ్య, రవి, దుర్గారెడినడ, రాజిరెడ్డి, రాజు, మన్నె అనంద్, కొలను రఘువర్మ, మిట్టపల్లి గణేష్, జానకి చందు, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి
### డీఎస్పీ ప్రసన్నకుమార్



మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

**పాపన్నపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండలంలో గణేష్ ఉత్సవాలు, మిలాన్ ఉన్ నబీ వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వినాయక మండప నిర్వాహకులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించారు. వేడుకల్లో అన్నీ వర్గాలు, మతాల ప్రజలు పరస్పర సహకారం, సోదర భావంతో వ్యవహరించుకోవాలని సూచించారు. నవరాత్రి వేడుకలకు పోలీసు శాఖ పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఇరువర్గాల మత పెద్దలు, ఆయా గ్రామాల్లోని మండపాల నిర్వాహకులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విత్తన గణపతిని పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడదాం
### -హరితసేన మండల కో-ఆర్డినేటర్ శ్రీనివాస్‌గౌడ్



వైస్‌ఛాన్స్‌లర్ రాజిరెడ్డికి విత్తన గణపతిని అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

**ములుగు, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** విత్తన గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని హరితసేన మండల కో-ఆర్డినేటర్ మహదేవుని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ దండ రాజిరెడ్డి, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపిడిఓ స్వర్ణకుమారి, మెడికల్ ఆఫీసర్ దీప్తి, ఎస్ఐ విజయ్‌కుమార్‌లకు విత్తన గణపతిలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్‌కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణలో భాగంగా సిద్దిపేట జిల్లా హరితసేన కో-ఆర్డినేటర్ చెప్యాల రాజేశ్వరరావు నేతృత్వంలో విత్తన గణపతిలను అధికారులకు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయనతో పాటు గ్రామ కో-ఆర్డినేటర్ మహ్మద్ జాంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## కొక్కొండలో సిసి రోడ్డు ప్రారంభం

**ములుగు, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కొక్కొండ గ్రామంలో వైకుంఠధామం వరకు వేసిన సిసి రోడ్డును శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగనోళ్ల విజయ మోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్‌గుప్తలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఏఎంసి చైర్మన్ విజయ మోహన్

# యూరియా సమస్య పరిష్కరించాలి..
# లేకుంటే రహదారులు ముట్టడిస్తాం : మాజీ ఎమ్మెల్యే



రైతు సేవా కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**రామాయంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త :** యూరియా కొరతతో అన్నదాతలు పడుతున్న ఇబ్బందులపై టిఆర్ఎస్ భగ్గుమన్నది. శుక్రవారం మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రామాయంపేట యూరియా దుకాణాల ఎదుట బిఆర్ఎస్ కార్యకర్తలతో ఆందోళనచేపట్టారు. అన్నదాత ఆగ్రో సేవా కేంద్రం వద్ద మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగ్రో సేవా కేంద్రంతో పాటు, ఎరువుల దుకాణాల నిర్వాహకులు గంటమందు (పురుగు మందు) కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామంటూ రైతులను మోసం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. అధికారులు ఈ దందాపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. యూరియా కొరత లేదని ఒకరు, కేంద్ర ప్రభుత్వం వల్లే యూరియా కొరత ఏర్పడిందని మరొకరు, మంత్రులు పరస్పర ప్రకటనలు చేస్తూ, రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లోగా యూరియా సమస్య పరిష్కరించకపోతే, రైతులతో కలిసి రహదారులు ముట్టడిస్తామని హెచ్చరించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రైతులకు యూరియా కొరత లేకుండా చూశారని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు యూరియా కోసం కన్నీళ్లు పెట్టుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాదే చంద్రం, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ పోచమ్మల ఐలయ్య, బిఆర్ఎస్ నాయకులు కన్నాపురం కృష్ణ గౌడ్, బసన్నపల్లి రాజుయాదవ్, ఉమామహేశ్వర్, ఐరేని బాలుగౌడ్, ధర్మారం సిద్ధిరామిరెడ్డి, ఉడుత సిద్ధయ్య, నీల రాజు, ఎండి హస్నుద్దీన్, శ్రీకాంత్ సాగర్, ఎస్.కె అహ్మద్, బోయిని స్వామి, నరేందర్‌రెడ్డి, సుభాష్ రాథోడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న అధికారులు, నాయకులు

## అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు భూమిపూజ

**మర్కుక్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఇప్పలగూడెం, మర్కుక్ గ్రామాల్లో శుక్రవారం నూతన అంగన్వాడీ భవన నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విడతల వారీగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ గ్రామాల అభివృద్ధితోపాటు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అశోక్‌కుమార్, పిఏసిఎస్ చైర్మన్ రంగారెడ్డి, పిఆర్ ఏఈ పాషా, వంటిమామిడి ఏఎంసి చైర్మన్ విజయ మోహన్, డైరెక్టర్లు ర్యాకం యాదగిరి, పత్తి నర్సింలు, అంగన్వాడీ మండల సూపర్వైజర్ దుబేరా రాణి, ఈజిఎస్ టీఏ రాజు, మాజీ సర్పంచ్ ప్రసన్న సుధాకర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్లు నాగలక్ష్మి, శ్రీలత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజారాం తండాలో పనుల జాతర



మాట్లాడుతున్న అధికారులు

**కంగ్టి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండలంలోని రాజారామ్ తండా గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర 2025లో భాగంగా ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొని పంటభివృద్ధి, భూసంరక్షణ, పర్యావరణ పరిరక్షణ,వ్యవసాయ క్షేత్రంనికి వెళ్లే రహదారులకు కలవట్లు, క్యాటరీన్ షెడ్డులు( బర్రెలా షెడ్డులు, గొర్ల మేకల షెడ్డులు) వంట ల పై గ్రామస్తులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం ఏపీఓ నర్సిములు, టీఏ దశరథ్, పంచాయతీ సెక్రటరీ రాజు పవార్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ పల్లవి పర్శురాం, మాజీ సర్పంచ్ ఖీరు నాయక్, మాజీ ఎంపీటీసీ సాలిబాయి గంగారాం, రవీందర్ డీలర్, అధ్యక్షులు జాదవ్ జీవన్, రాంకిషన్,మణిరం, మోతిలాల్,బాబూషింగ్, శంకర్, గోపాల్, అంబర్‌షింగ్ పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

**అల్లాదుర్గం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం నిమితనం బిజెపి ఆధ్వర్యంలో చేపట్టనున్న సెక్రెటేరియట్ ముట్టడి సందర్భంగా అల్లాదుర్గంకు చెందిన బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుత రాష్ట్రప్రభుత్వం గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని విమర్శించారు. రైతులకు ఎరువులు, యూరియా సరిగ్గా సరఫరా చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. హౌస్ అరెస్టయినవారిలో బిజెపి నాయకులు రాములు,రమేష్, బాలరాజులు ఉన్నారు.



అరెస్ట్ అయిన బిజెపి నాయకులు



కుకునూరుపల్లిలో అంగన్‌వాడి భవనానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

## పనుల జాతర కార్యక్రమం ప్రారంభం

**కొండపాక, ఆగస్టు 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన పనుల జాతర కార్యక్రమాన్ని కుకునూరుపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎన్అర్ఈజిఎస్ పథకం కింద మంజూరైన పనులను శుక్రవారం ఎంపిడిఓ రాంప్రసాద్ ప్రారంభించారు. అందులో భాగంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని నూతన అంగన్‌వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అంతే కాకుండా కుకునూరుపల్లి, మంగోల్, మేదినిపూర్ ఇంకుడు గుంతలకు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుద్య కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ్మాచారి, పంచాయతి కార్యదర్శులు, పీల్డ్ అసిస్టెంట్‌లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం
### వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మీశేషారెడ్డి



పనుల జాతరలో పాల్గొన్న వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీశేషారెడ్డి

**అల్లాదుర్గం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని వట్పల్లి మర్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల లక్ష్మీశేషారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉపాధి పనుల జాతరలో భాగంగా పలు గ్రామాల్లో పనులు ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అల్లాదుర్గంలోని వీరభద్రుని గుడికి సంబంధించ శౌచాలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, ఎంపిడివో చంద్రశేఖర్, ఎపివో సుధాకర్, ఏఇ రమేష్, పంచాయితీ కార్యదర్శి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకిషన్, జైపాల్, రాజు, బేతయ్య, సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వరిలో చీడపీడల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలి

**అల్లాదుర్గం, ఆగస్టు 22, ప్రభాతవార్త:** వరిలో కాండం తొలుచు పురుగు, ఆకుముడతకు అవసరమైన నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని మండల వ్యవసాయాధికారి రాజేశ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని ముస్లాపూర్‌లో శుక్రవారంనాడు పర్యటించి పంటలను పరిశీలించారు. ముఖ్యంగా వరిలో ఆకు ముడత, కాండంతొలుచు పురుగు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.వీటి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, రైతులకు ఈ విషయంలో అవసరమైన సలహాలు, సూచనలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏమైనా సందేహాలుంటే తమను సంప్రదించాలని వారు పేర్కొన్నారు.

## తాత జ్ఞాపకార్థం అల్లాదుర్గంకు వైకుంఠరథం విరాళం

**అల్లాదుర్గం,ఆగస్టు 22, ప్రభాతవార్త:** గ్రామస్తులకు ఉపయోగకరంగా ఉంటుందని భావించిన మనుమడు వైకుంఠరథాన్ని గ్రామానికి విరాళంగా అందచేశారు. అల్లాదుర్గం గ్రామానికి చెందిన కీర్తిశేషులు శ్రీరాం బసవయ్య జ్ఞాపకార్థం మనుమడు శ్రీరాం నవీన్‌గుప్త గ్రామానికి వైకుంఠరథాన్ని అందచేశారు. ఆయన నాయనమ్మ చేతులమీదుగా ఈ రథాన్ని గ్రామస్తులకు అందచేశారు. ఈ సందర్భంగా నవీన్‌గుప్త మాట్లాడుతూ సంగారెడ్డిలో చిరు వ్యాపారం చేస్తున్నానని, గ్రామస్తులకు ఏదైనా సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ వైకుంఠరథాన్ని అందచేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# అబద్ధాల పునాదులపై ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం
### బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



కొండపోచమ్మ సాగర్‌ను తిలకిస్తున్న బిఆర్ఎస్ నేతలు

**మర్కుక్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** అబద్ధాల పునాదులపై ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతగాక డైవర్షన్ రాజకీయాలు చేస్తూ లబ్ధి పొందుతున్నారని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం కొండపోచమ్మప్రాజెక్టును బిఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్‌లోకి పరవళ్లు తొక్కుతున్న గోదావరి జలాలను చూస్తే సంతోషంగా ఉందని, కెసిఆర్ పుణ్యమా అని ప్రాజెక్టుల ద్వారా గోదావరి జలాలను చూస్తున్నామన్నారు. రెండుసంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ సమావేశం ఏర్పాటు చేసినా కాళేశ్వరం కూలిపోయిందని, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కెటిఆర్‌లపై అబాండాలు, అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రప్రజల కళ్లముందే కాళేశ్వరం నుండి 7 బాహుబలి మోటార్ల ద్వారా గోదావరి జలాలు రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులోకి పరవళ్లు తొక్కుతున్నాయని పేర్కొన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు 6 పంపుల ద్వారా నీటిని పంపించాల్సి వుండగా ఒకే ఒక్క పంప్‌ను స్టార్ట్ చేయడం వల్ల నీరు వృధాగా పోతుందన్నారు. కొండపోచమ్మ సాగర్‌ను పూర్తిగా నింపినట్లయితే ఇక్కడి నుండి హల్దీవాగు, కూడవెల్లి వాగు, సంగారెడ్డి కెనాల్, రామాయంపేట, జగదేవ్ పూర్ కెనాల్‌లోకి గోదావరి జలాలను వదిలితే లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి పాండుగౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, బిఆర్ఎస్ బిసిసెల్ మండల అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్, నాయకులు పత్తి బాబు, సంతోష్, మహేష్, నవాజ్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎస్ఐ

**పాపన్నపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మొక్కలు నాటి సంరక్షి ంచడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు.ఏఎస్సై దేవీదాస్, కానిస్టేబుళ్లు శివకుమార్, వసంత్, నానుసింగ్, నర్సింలు, నాగలక్ష్మీ ్మ ఉన్నారు.

## దివ్యాంగులు ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా కమ్యూనిటీ మొబైల్ ఆఫీసర్ రాజు

**పెద్దశంకరంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త :** జిల్లాలో సదరం క్యాంపు ద్వారా గుర్తించబడిన దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలు ఉచితంగా అందించుటకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఎంపిక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కమ్యూనిటీ మొబైల్ ఆఫీసర్ రాజు అన్నారు. పెద్దశంకరంపేటతోపాటు అల్లాదుర్గం, టేక్మాల్ రేగోడు మండలాల పరిధిలోని దివ్యాంగుల కోసం శుక్రవారం పట్టణంలోని భవిత సెంటర్లో సమగ్ర శిక్షణ, కృత్రిమ అవయవాల కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో మూడు రోజుల పాటు ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండవ శిబిరం ఈనెల 23న తూప్రాన్ మూడవ శిబిరం 25న మెదక్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఇక్కడ నిర్వహించిన శిబిరాన్ని నాలుగు మండలాలకు చెందిన దివ్యాంగులు సద్వినియోగం చేసుకొని ఉపకరణాలను పొందాలని సూచించారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు పరీక్షలు చేసి ఎవరెవరికి ఎలాంటి పరికరాలు అవసరమో నిర్ధారిస్తారని, నెలరోజుల లోపు ఆలింకో సంస్థ నుండి పరికరాలు తెప్పించి పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్. వైద్యాధికారి షఫీయుద్దీన్. ఎంఈఓ లు వెంకటేశం, ధనుంజయగౌడ్. ప్రత్యేక వైద్యాధికారి సుమకాంబ్లే పాల్గొన్నారు.

## నానో యూరియా, డిఎపిపై రైతులకు అవగాహన సదస్సు

**కొమురవెల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం ఐఎఫ్ఎఫ్‌సిఓ సంస్థ ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు నానో యూరియా, నానో డిఎపి పంటలపై పిచికారి చేయడం వలన కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి వివరించారు. ఒక బస్తా యూరియా 45 కేజీ, ఒక నానో యూరియా 500 ఎంఎల్‌తో సమానమని యూరియా బస్తా కోసం బారులు తీరి సమయం వృధా చేసుకోవడం కంటే ఒక్క 500 ఎంఎల్ నానో యూరియా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇస్కో మేనేజర్ చంద్రబాబు నాయుడు, ఎడిఎ రాధిక, ఏవో వెంకట్ రావమ్మ, ఎఈఓ భాస్కర్‌రెడ్డి, ఏఈవో రవళి, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు, ఎరువుల డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## జానపద ప్రతిభ ప్రశంసా పత్రం అందుకున్న కీర్తిప్రియ

**కొమురవెల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ సాంస్కృతికసారధి కవి గాయకులు పిన్నింటి రత్నం కూతురు పిన్నింటి కీర్తిప్రియ గురువారం రాత్రి హన్మకొండలో పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో జరిగిన ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా టీవీ అంజలి మీడియా, రాష్ట్ర భాష సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఓరుగల్లు జానపద కళా శిఖరాలు దివంగత శంకరన్న సారంగపాణి యాదిలో జరిగిన జానపద జాతరలో పిన్నింటి కీర్తిప్రియ అద్భుతమైన జానపద గీతాలు ప్రదర్శించారు. 2025 ఉత్తమ జానపద ప్రతిభఏ పురస్కారం కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత ప్రభుత్వ సాంస్కృతిక సలహా మండలి సభ్యులు పసునూరి రవీందర్, రచయిత, సినీగాయకుడు వరంగల్ శ్రీనివాస్, ప్రజా గాయకులు వల్లంపట్ల నాగేశ్వర్‌రావు, గిద్దె రాంనర్సయ్య, దేవేందర్, అంజలి మీడియా చైర్మన్ రాజు చేతుల మీదుగా ప్రతిభ పురస్కారం అందుకున్నారు. కార్యక్రమంలో బుచ్చన్న, సునీల్, శివ, రత్నం, సంజీవ, సంజీవ నాయక్ తదితరులు పాల్గొన్నారు. పురస్కారం రావడం పట్ల గ్రామస్తులు, మండల ప్రజలు,కవులు, కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## యూరియా కోసం రైతుల నిరసన

**అక్కన్నపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు శుక్రవారం హుస్నాబాద్ టూ జనగాం వెళ్లే రోడ్డుపై బైటా యించి నిరసన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి పొలాలు పొట్టదశలో ఉన్నాయని యూరియా చల్లకపోతే పంటకు తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు తెలిపారు. వెంటనే మంత్రి ప్రభాకర్‌గౌడ్ స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించేలా చూడాలని కోరారు. యూరియా అందించడంతో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## హైమోస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ

కొండపాక, ఆగస్టు 22, ప్రభాతవార్త : కుకునూరుపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద ఎమ్మెల్సీ నిధుల నుండి మంజూరైన హైమోస్ట్ లైట్లను శుక్రవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, మల్లం ఐలయ్య, లక్ష్మణ్‌రాజు, కనకయ్య, మాజీ ఎంపిటిసి భూములుగౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నాగులపల్లి నర్సింలు, నాయకులు పాల్గొన్నారు.

## చేతివృత్తిదారుల పొట్టగొడుతున్న మార్వాడీలు
### -స్వర్ణకార సంఘం జిల్లా నాయకుడు అరవిందచారి

**మర్కుక్, ఆగస్టు 22 (ప్రభాతవార్త):** మార్వాడీలు గ్రామాల్లో చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న చేతివృత్తిదారుల పొట్టగొడుతున్నారని స్వర్ణకార సంఘం జిల్లా నాయకుడు అరవిందచారి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మర్కుక్‌లో ఆయన మాట్లాడుతూ మార్వాడీలు గ్రామాల్లో పలు రకాల దుకాణాలు ఏర్పాటుచేసి చిరు వ్యాపారులకు నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే మండలకేంద్రం నుండి గ్రామాల వరకు అనేక మార్వాడీ షాపులు ఏర్పాటుచేశారని, దీంతో గ్రామీణ చేతివృత్తిదారులు జీవనోపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. చేతివృత్తిదారులను రక్షించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## మహా ధర్నాను విజయవంతం చేయాలి

**కొండపాక, ఆగస్టు 22, ప్రభాతవార్త :** పెన్షన్ భిక్షకాదు హక్కు అని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని పిఆర్‌టియు కుకునూరుపల్లి మండల అధ్యక్షుడు కూరెల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు శాఖ తరపున సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిర పార్కు వద్ద నిర్వహించనున్న మహా ధర్నా పొస్టర్‌ను భోజన విరామ సమయంలో అవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులందరు పాల్గొని విజయవంతం చేయాలని అయన కోరారు. కార్యక్రమంలో పిఆర్‌టియు నాయకులు తిరుమల వెంకటరమణ, అజయ్




పిఆర్‌టియు మహా ధర్నా పోస్టర్‌ను అవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**చౌటకూరు, ఆగస్టు 22(ప్రభాతవార్త):** ఆర్టీసీ బస్సు ఢీకొని ఒక వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పుల్కల్ ఎస్ఐ విశ్వజన్ కథనం ప్రకారం.. మండలంలోని మిన్పూర్ గ్రామానికి చెందిన మంగలి నర్సింలు(34) ఈ నెల 19వ తేదీన సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసీ(టీజీ15 జడ్ 0027) బస్సు సింగూరు నుంచి సంగారెడ్డి వెళ్తున్నది. ఈ క్రమంలో నర్సింలు స్వగ్రామానికి వెళ్లేందుకు బస్సులో ఎక్కాడు. డ్రైవర్, కండక్టర్‌కు చెప్పకుండానే అకస్మాతుగా బస్సులో నుంచి కిందకు దిగుతూ రోడ్డుపై పడిపోయాడు. ఈ సంఘటనలో నర్సింలు కాళ్లకు, పొత్తి కడుపు వద్ద బలమైన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అక్కడ గురువారం మృతి చెందాడు. మృతుడి తల్లి దత్తమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి**



వీరభద్రస్వామిని దర్శించుకున్న కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి

**గుమ్మడిదల, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీభద్రకాళీసమేత వీరభద్రస్వామి ఆలయాన్ని గుమ్మడిదలమండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి, శుక్రవారం సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శశిధర్‌గుప్తా, ఆలయకమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్‌రెడ్డి, ఆలయ పర్యవేక్షకులు సోమయ్య, ఆలయ ధర్మకర్తలు ఆశ, రాజు, భాస్కర్‌గౌడ్, యాదగిరి, నాయకులు కానుకుంట సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బసవన్నకు ఇత్తడికవచం అందజేత

**-దాత ఎడవల్లి బాలరాజ్**



ఇత్తడి కవచం తయారు చేయించిన ఎడవల్లి బాలరాజు

**గుమ్మడిదల, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి వీరన్నగూడెం వార్డులో కొలువైయున్న భద్రకాళీసమేత వీరభద్రస్వామి ఆలయప్రాంగణంలో కొలువైన దేవస్థానంలోని బసవన్నకు ఇత్తడి కవచము తయారు చేయించి ఇచ్చిన దాత ఎడవల్లి బాలరాజు, కుటుంబసభ్యులు. వారు మాట్లాడుతూ కవచం ధరింపజేసే భాగ్యం దొరికినందుకు చాలా ఆనందంగా ఉందని నిత్యం మాకుటుంబసభ్యులందరూ ఆయన సన్నిధానంలో ఆయన కృపకు భాగ్యలం అవుతామని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శశిధర్‌గుప్తా, పాలక మండలి చైర్మన్ ప్రతాపరెడ్డి, ధర్మకర్తలు భాస్కర్‌గౌడ్, యాదగిరిగౌడ్, శ్రీమతి ఆశ, అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి టిఎల్ఎం మేళా నిర్వహణ

**-ఎంఈఓ డి రాంబాబు**



విజేతలకు బహుమతి అందిస్తున్న మండల విద్యాధికారి

**గుమ్మడిదల, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలవిద్యాధికారి డి.రాంబాబు మాట్లాడుతూ గుమ్మడిదల మండలస్థాయి టిఎల్ఎం (ఉపాధ్యాయ బోధనోపకరణం)మేళాను ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రాథమిక ఉన్నతపాఠశాలలలో విద్యార్థులకు బోధించే తెలుగు, ఇంగ్లీష్, గణితము, ఈవిఎస్ సబ్జెక్టులు వివరించడానికి టీచర్స్ ఉపయోగించే వివిధరకాల బోధనోపకరణాలను ప్రదర్శించడం జరిగింది. మండలంలోని 16 పాఠశాలల నుండి ఉపాధ్యాయులు వివిధ రకాల బోధనోపకరణాలు తయారుచేసుకునివచ్చి ప్రదర్శించడం జరిగింది. వీటిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన 10మంది ఉపాధ్యాయులను జిల్లాస్థాయికి ఎంపికచేయడం జరిగింది. ఎంపికైన పదిమంది ఉపాధ్యాయులను జిల్లాకు పంపుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానుకుంట హెచ్ఎం నీరజ, గుమ్మడిదల హెచ్ఎం సుబ్బలక్ష్మి, దోమడుగు హెచ్ఎం శ్రీనివాస్, అన్నారం హెచ్ఎం, పొలీణ, జిల్లాకు ఎంపికైనవారిలో టేకులపల్లి సునీత, మండల ప్రథమస్థానంలో నిలిచారు. సబిత, అమరావతి, పుష్పలత, ఆరోగ్యమ్మ, వాణిశ్రీ, సుజాత, శ్రీలత, అపర్ణ, శారద, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మాధవానంద సరస్వతిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



మాధవానంద సరస్వతిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

**కొల్చారం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
కొల్చారం మండల పరిధిలోని రంగంపేట గ్రామశివారులోని ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతిని శుక్రవారం నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మెదక్‌జిల్లా గ్రంథాలయచైర్మన్ సుహాసినిరెడ్డి దర్శించుకున్నారు. ముందుగా ఆశ్రమంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలను స్వీకరించి, స్వామివారి ఆశీర్వాదాలను పొందారు. అనంతరం రంగంపేట గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ బండి సుజాతరమేష్, నాయకులు కొమ్ముల రవీందర్‌గౌడ్ ఏర్పాటుచేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశంగౌడ్, నాయకులు వెంకట్‌గౌడ్, నవాజ్‌రెడ్డి, వెంకటరెడ్డి, గొండ కృష్ణ, వెంకట్‌గౌడ్, కంచర్ల నాగరాజు, గోవర్ధన్, సావిత్రిరెడ్డి, నర్సింలు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మండలంలో పనుల జాతర

**పుల్‌కల్, అగస్టు 22, ప్రభాతవార్త:**
ఉమ్మడి పుల్కల్ మండలంలో పనుల జాతర2025 కింద శుక్రవారం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎన్ఆర్ఎజీఎస్ పథకం కింద ఇంకుడు గుంతలు, బర్లదొడ్లు, గొర్రెల షెడ్లు తదితర వాటి నిర్మాణ పనులకు ఎంపీడీవోలు ఆనందమేరీ, శంకర్ లు శుక్రవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఉమ్మడి పుల్కల్ మండలంలోని అన్నీ గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ఆయా పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పూర్ మాజీ ఉప సర్పంచ్ గుండన్నోల్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గొల్ల మహేశ్, కార్యదర్శి పావని, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్‌పూర్‌లో గంటలోపే యూరియా పంపిణీ

**-యూరియా కోసం రైతుల తిప్పలు**



**చౌటకూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
చౌటకూర్ మండలంలో యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడంలేదు. అవసరం మేరకు మండలానికి యూరియా కేటాయింపులు చేయకపోవడంతో అరకొరగా వచ్చిన యూరియా బస్తాల కోసం రైతులు ఎగబడుతున్నారు. రెండు బస్తాల యూరియా పొందడానికి తెల్లవారుజాము నుండే క్యూలైన్లలో నిలబడి నిరీక్షిస్తున్నారు. మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో గల హాకా సర్వీస్ కేంద్రానికి గురువారం ఒకలోడు యూరియా బస్తాలు వచ్చాయి. విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాల రైతులు శుక్రవారం ఉదయం నుండే యూరియా బస్తాల కోసం బారులు తీరారు. తమ వరకు అందుతాయో లేదోనన్న ఆందోళనతో ఒకరినొకరు తోసుకుంటూ బస్తాలకోసం ఎగబడ్డారు. పట్టదారు పాస్‌బుక్‌కు రెండుబస్తాలచొప్పున అందజేయడంతో కొంతమంది రైతులకు బస్తాలు లభించగా, మరికొంతమందికి అందలేదు. దీంతో చేసేదిలేక తెల్లవారుజాము నుండి క్యూలైన్లో నిలబడిన రైతులు అసహనం వ్యక్తంచేస్తూ వెనుదిరిగారు. మండల వ్యవసాయాధికారి ప్రవీణ హాకా సర్వీస్ కేంద్రంలో రైతుల పేరు రాసుకుని బస్తాలు పంపిణీ చేశారు. చౌటకూర్ మండలానికి ప్రస్తుత ఖరీఫ్‌సీజన్‌కు 1,119 మెట్రిక్ టన్నుల యూరియా బస్తాలను కేటాయించారని ఎవో తెలిపారు. ఇప్పటి వరకు 825 మెట్రిక్‌టన్నుల బస్తాలను అందజేశామన్నారు. డిసిఎంఎస్, అగ్రోస్, హాకా కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ జరుగుతుందన్నారు. వరిపైరుకు రెండవ డోస్ వేయడానికి ఇంకా గడువు ఉన్నన్నప్పటికీ, యూరియా కొరత ఉందంటూ అడ్వాన్స్ తీసుకెళ్లి నిల్వ చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దీంతో ఇప్పటివరకు యూరియా బస్తాలు పొందని రైతులు అవస్థలు పడుతున్నారని ఆమె విచారం వ్యక్తంచేశారు. రైతులకు యూరియాను అందుబాటులో ఉంచుతామని ఆందోళనచెందాల్సిన అవసరంలేదని ఎవో ప్రవీణ తెలిపారు.

## పనుల జాతర ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

**నిజాంపేట్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
నిజాంపేట్ మండల పరిధిలోని నాగ్ధర్ గ్రామంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర 2025లో భాగంగా పనుల, పంటల అభివృద్ధి, భూసంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయ క్షేత్రానికి వెళ్లే రహదారులకు కలవట్లు, క్యాటరీన్ షెడ్డులు(బర్రెల, గొర్రెల, మేకల షెడ్డులు) వంటి పనులలో భాగంగా ఈరోజు నాగ్ధర్ గ్రామం పనుల జాతర కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా ఎక్కువగా పనితనం కనబరచిన మహిళలను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. అలాగే ఎమ్మార్‌ఈజిఎస్ పథకం ద్వారా మంజూరు అయిన కోళ్ల ఫార్మ్‌ను ప్రారంభించారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు మండల ఎంపిడిఓ సంగ్రం, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపిటిసి గోలి రాములుసేట్, నరసింహగౌడ్, దస్తయ్య, అమృతి, గ్రామపెద్దలు, గ్రామప్రజలు, కాంగ్రెస్‌పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతరలో పనుల ప్రారంభోత్సవం



పనులను ప్రారంభిస్తున్న అధికారులు

**జోగిపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఉపాధిపనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పలుగ్రామాల్లో వివిధపనులను ప్రారంభించారు. మండలపరిధిలోని రోళ్లపాడు, చింతకుంట, కోడెకల్, నేరెడిగుంట, కన్‌సాన్‌పల్లి, సంగుపేట, నాదులాపూర్, డాకూరు గ్రామాలలో పనులజాతరలో భాగంగా అధికారులు క్యాటిల్‌షెడ్, ఇంకుడుగుంతలు, గొర్రెలషెడ్, పౌల్ట్రీషెడ్ పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామసభలు నిర్వహించారు. ఇందులో ఎంపిడిఓ రాజేష్, ఎంపివో సోమనారాయణ, ఎపివో అర్చన, ఈసి ఉదయ్‌కుమార్, టిఏ లక్ష్మారెడ్డి, ప్రశాంత్, మొగులయ్య, సర్దార్‌సింగ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆయాగ్రామాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**-డిసిహెచ్ఎస్ సంగారెడ్డి**

**జోగిపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
విధుల్లో నిర్లక్ష్యంవహిస్తే కఠిన చర్యలు తప్పవని డిసిహెచ్ఎస్ సంగారెడ్డి జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లను హెచ్చరించారు. శుక్రవారం ఆయన జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి ఆరాతీశారు. ప్రధానంగా డాక్టర్లు సమయపాలన పాటించాలని, సాయంత్రం నాలుగు గంటల వరకు డాక్టర్లు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని హెచ్చరించారు. అలాగే ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన సేవలను ఎలాంటి అలక్ష్యం లేకుండా అందించాలని, రోగులతో సున్నితంగా వ్యవహరించాలని సూచించారు. ఆసుపత్రిలో విధులు నిర్వహించే విషయంలో క్రిందిస్థాయి నుంచి పైస్థాయి వరకు అందరూ బాధ్యతాయుతంగా ఉండాలని తెలిపారు. ఇకనుంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు అందించే సేవల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు

**-టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్**

**టేక్మాల్, ఆగస్టు 22 ప్రభాతవార్త:**
టేక్మాల్ ప్రధాన రోడ్ల నిర్మాణ పనులకు గాను నిధులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి దామోదర్‌రాజనర్సింహ మంజూరుచేశారని మండల పార్టీ అధ్యక్షులు నిమ్మనరమేష్ అన్నారు. శుక్రవారం టేక్మాల్‌లో స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ టేక్మాల్ మండలంలోని ప్రధాన రోడ్లు చింతకుంట నుండి కొత్తపల్లి 5 కోట్లు, ధనూర నుండి టేక్మాల్ చౌరస్తా 3కోట్లు, పాపన్నపేట మండలం నార్సింగి నుండి ఎల్లుపేట, బొడగట్టు మీదుగా శంకరంపేట్ వరకు రోడ్డు నిర్మాణం పనులకు గాను రూ.12 కోట్లు మంజూరుచేశారన్నారు. త్వరలో మంత్రి దామోదర్ శంకుస్థాపన కార్యక్రమం చేపట్టి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారని అన్నారు.

## ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్‌పార్టీ మోసం

**-అమీన్‌పూర్ మున్సిపాలిటీ 1,2 అధ్యక్షులు అనిల్‌చారి, ఈర్ల రాజు**




అమీన్‌పూర్ మండల్ అధ్యక్షులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

**అమీన్‌పూర్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
ఆరుగ్యారెంటీలపేరుతో ప్రజలను కాంగ్రెస్‌పార్టీ మోసంచేస్తుందని అమీన్‌పూర్ మున్సిపాలిటీ 1,2 అధ్యక్షులు అనిల్‌చారి, ఈర్ల రాజులు అన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంను ప్రశ్నించేందుకు, స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గుంతల రోడ్లు, వీధి కుక్కల స్వైర విహారం, ప్రభుత్వం బిల్లులు చెల్లించక అస్తవ్యస్తమైన పాలనకు వ్యతిరేకంగా చేపట్టిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమానికి బిజెపి పిలుపు ఇవ్వడంతో శుక్రవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ 1,2 అధ్యక్షులు అనిల్‌చారి, ఈర్ల రాజులను తెల్లవారుజామున పోలీసులు అరెస్ట్‌చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాపాలన అంటూ ప్రజలను మోసంచేసిన రేవంత్‌రెడ్డి తెలంగాణకు అవసరం లేదన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఢిల్లీ పర్యటనలకే పరిమితమైన సిఎం తెలంగాణకు అవసరం లేదన్నారు. ప్రజల కోసం, తెలంగాణ కోసం బిజెపి పార్టీ పోరాటం కొనసాగిస్తుందన్నారు. బిజెపి నాయకుల అరెస్టులతో ప్రశ్నించే గొంతుకలను ఆపలేరని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రం అభివృద్ధికి కృషి చేయాలని వారు డిమాండ్‌చేశారు.

## కమ్యూనిటీ టాయిలెట్ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**టేక్మాల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
టేక్మాల్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రూ.3,00,000 నిధులతో కమ్యూనిటీ టాయిలెట్ నిర్మాణానికి జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టేక్మాల్ మండలంలోని ప్రజలు నిత్యం వివిధపనులకోసం మండల కార్యాలయాలకు వస్తుంటారని, వారి అవసరాల కోసం టాయిలెట్లు నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ తులసీరామ్, ఎంపిడివో రియాజుద్దీన్, టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్, జిల్లా ఆర్టిఏ మెంబర్ మల్లారెడ్డి, పంచాయతీరాజ్ ఎఈ గోపాల్, టేక్మాల్ ఈవో రాకేష్, బిఆర్ఎస్ అధ్యక్షులు భక్తుల వీరప్ప, టేక్మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్, ఆకులపల్లి పాపయ్య, ఆశిలి సాగర్, నాయికోటి భాస్కర్, శివ మల్లయ్య, భరత్, శివగౌడ్, సుధాకర్, పట్నం రాజు, టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయిశేషుగౌడ్, టేక్మాల్ మాజీ అధ్యక్షులు తలారి అశోక్ తదితరులు పాల్గొన్నారు. నిమ్మ రమేష్ మాట్లాడుతూ టేక్మాల్ మండలాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న మంత్రివర్యులు దామోదర రాజ నర్సింహకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గుమ్మడిదల ఎస్సైను సన్మానించిన నాయకులు

**గుమ్మడిదల, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండల ఎస్సై లక్ష్మీ ్రకాంత్‌రెడ్డిని కానుకుంట గ్రామ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. శాంతిభద్రతల దృష్ట్యా తమ సహకారం అందించాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు కుమ్మరి సంఘం మండల అధ్యక్షులు కుమ్మరి వెంకటేష్, నాయకులు నక్క వెంకటేశంగౌడ్, ఇప్ప లక్ష్మీ నరసింహారెడ్డి, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పుల్‌కల్ మండలంలో పనుల జాతర ప్రారంభం




పనుల జాతరను ప్రారంభిస్తున్న దృశ్యం

**పుల్కల్, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
గురువారం పుల్కల్ మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించి పనులజాతర కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ పనుల జాతర కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి బాలరాజ్ ముదిమాణిక్ గ్రామంలో ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యక్తిగతంగా ప్రభుత్వం ఇస్తున్న పనులు బర్రెల షెడ్డు, గొర్రెల షెడ్డు, కోళ్ల షెడ్డు, కొత్త వ్యవసాయ బావుల తవ్వకం, పండ్ల తోటల పెంపకం, భూమి అభివృద్ధి పనులు, కంపోస్ట్ నిర్మాణం, అజోల పిట్ నిర్మాణం, ఫీష్పందు నిర్మాణం, సోక్‌ఫిట్ నిర్మాణం, మొదలైన పనులు అర్హులందరూ చేసుకోవాలని తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈపనులజాతర కార్యక్రమం అందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో బర్ల షెడ్డు నిర్మించుకొని ఉన్న ఇద్దరు లబ్దిదారులకు ఈసందర్భంగా చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. డి.వెంకట్‌రెడ్డి అనే రైతు బర్రెల షెడ్డు నిర్మించుకోవడానికి ముందుకు రాగా వారికి మంజూరుపత్రాలు అందజేసి భూమి పూజచేసి పనులు ప్రారంభించడం జరిగింది. అనంతరం పుల్కల్ మండలపరిషత్ ఆవరణలో కొత్తగా నిర్మిస్తున్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీమతి ఆనందమేరి, ఎంపిఓ వెంకటేశ్వరరెడ్డి, ఎపివో సంతోష్, ఈసి మహేశ్వర్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ తాహిర్, త్రిలోక్, మండల పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, బోయిని శ్రీను, ఉదయ్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**-గుమ్మడిదల స్టేషన్లో మరమతులు: ఎడిఈ దుర్గాప్రసాద్**

**గుమ్మడిదల, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలం మున్సిపాలిటీ పరిధిలోని గుమ్మడిదల 132 కెవి స్టేషన్‌లో 33కెవి దుండిగల్ బ్రేకర్ మరమ్మతుల కారణంగా దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ 33/11 కెవి సబ్ స్టేషన్‌లో 33/11 కెవి ప్రకృతి నివాస్‌కు బొంతపల్లి, దోమడుగు ఇండస్ట్రియల్ ఫీడర్లపై ఉన్న పరిశ్రమలు అన్నారం, దోమడుగు, వీరభద్రనగర్‌లకు శనివారము ఉదయం 12:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రకటనలో ఎడిఈ దుర్గాప్రసాద్ గుమ్మడిదల, బొంతపల్లి జిన్నారం ఎఈలు రవీందర్, వెంకటేశ్వర్లు తెలిపారు. వినియోగదారులు, పారిశ్రామికవేత్తలు, గృహ వినియోగదారులు, దుకాణదారులు సహకరించాలని వారు కోరారు.

## నానోయూరియా నానోడిఎపి వాడకంపై రైతులు దృష్టి సరించాలి

**-జిల్లా వ్యవసాయ అధికారి కె.శివప్రసాద్**

**గుమ్మడిదల, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
గుమ్మడిదలమండలంలో జిల్లావ్యవసాయాధికారి కె.శివప్రసాద్ అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించి రైతును ఉద్దేశించి మాట్లాడారు. యూరియాకుబదులు రైతులు వివిధరకాల పంటలలో అధికంగా యూరియా వాడుచున్నారని దీనివలన భూసారం దెబ్బతినడమే కాకుండా చీడపీడలు అధికంగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కావున రైతులు యూరియా, డిఏపి బదులుగా నూతన టెక్నాలజీ అయిన నానో యూరియా డిఏపి వాడడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. నానో యూరియా ఎకరానికి 500 ఎంఎల్ (అరలీటరు) పిచికారీ చెయ్యడం కానీ ఇతర అడుగుమందులతో కలిపి చల్లడం కానీ చేస్తే సరిపోతుంది, దీనివల్ల మొక్కలకు త్వరగా అందడంతోపాటు అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్‌లో రైతులు ఘన యూరియా కోసం ఎదురు చూడకుండా ద్రవ యూరియా వాడటం అలవాటు చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం గుమ్మడిదల మండలంలో దాదాపు 500ఎకరాల వివిధరకాల పంటలకు (వరి, మొక్కజొన్న, పత్తి, కంది, కూరగాయలు) వాడారని, మంచిఫలితాలు కన్పించడం గమనించారని రైతులను అభినందించారు. స్థానిక ఎరువుల షాపు వద్ద నానో (ద్రవ)యూరియా వాడటంపై రైతులతో మాట్లాడారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, పాక్స్ సెక్రటరీ లక్ష్మణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పనుల అవకతవకలపై డిఎల్‌పిఓ విచారణ



దౌల్తాబాద్‌లో విచారణ జరుపుతున్న డిఎల్‌పిఓ, ఇతర అధికారులు

**హత్నూర, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
హత్నూర మండలం మేజర్ గ్రామపంచాయతీ దౌల్తాబాద్ గ్రామ పరిధిలో జరిగిన పనుల అవకతవకల గురించి వచ్చిన ప్రజావాణి ఫిర్యాదులను పురస్కరించుకొని సంగారెడ్డి డిఎల్‌పిఓ అనిత, హత్నూర ఎంపిఓ ఎండి యూసుఫ్‌లు శుక్రవారం దౌల్తాబాద్ గ్రామంలో విచారణ జరిపారు. దౌల్తాబాద్ గ్రామపరిధిలో మండల పరిషత్ నిధులు నుంచి చేపట్టిన పనులను మంజూరు చేసిన దగ్గర పనిచేయకుండా నిధులు డ్రా చేశారని గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. మరో ఫిర్యాదు గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటి పర్మిషన్ల కొరకు ఇచ్చిన రసీదులలో అవకతవకలకు పాల్పడిన పూర్వ పంచాయతీ కార్యదర్శి బాలరాజ్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన బిజెపి నాయకులు బిట్ల మహేష్ ఇప్పటికే కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. రెండు ఫిర్యాదులను పురస్కరించుకొని అధికారులు గ్రామంలోని ఇంటి అనుమతులు తీసుకున్న వారినుంచి వివరాలు సేకరించారు. డూప్లికేట్ రసీదులు ఇచ్చినట్లు విచారణలో గుర్తించారు. మండలపరిషత్ నుంచి నిధులు మంజూరైన వార్డ్‌ను పరిశీలించారు. మంజూరైన చోట రోడ్డు నిర్మాణం పనులు చేపట్టలేదని గుర్తించారు. తదుపరి చర్యల నిమిత్తం నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ఎంపిఓ యూసుఫ్ తెలిపారు. విచారణలలో డిఎల్‌పిఓ అనిత ఎంపిఓ ఎండి యూసుఫ్‌తో పాటు పంచాయతీ కార్యదర్శి మజార్ అలీ, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ నర్సింలుగౌడ్, ఫిర్యాదుదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్స్ విడుదలచేయాలంటూ ధర్నా




తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న విద్యార్థులు

**జోగిపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
ఫీజు రీయంబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం జోగిపేట తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోల్ల మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం విడుదలచేయటం లేదని, వీటిని విడుదల చేయకపోవటంతో విద్యార్థులను డబ్బులు చెల్లించాలని విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని, సర్టిఫికేట్లు ఇవ్వటంలేదని తెలిపారు. అందుకని సాధ్యమైనంత త్వరగా విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదలచేసి విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాయి, రాజు, మహేష్, అనిల్, నికిత, హారిక, మమత, శ్రీలేఖ, దివ్యవాణి, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో మెగా ప్లాంటేషన్



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం

**జోగిపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:**
వంద రోజుల కార్యాచరణలో భాగంగా జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో శుక్రవారంనాడు మెగా ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ మొక్కలు పెంచటం వల్ల పర్యావరణ సమతౌల్యం కాపాడగలుగుతామని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కలను బాధ్యతగా నాటాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యస్.జ్యోతి, మున్సిపల్ ఎఇఇ శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ బి.శ్రీధర్, సిబ్బంది ఇఫ్తికార్ ఆలి, శ్రీనివాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.